క్లుప్తంగా

పేద విద్యార్థికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి బుధవారం పట్టణంలోని అక్కిరాజు కాలనీకి చెందిన నిరుపేద విద్యార్థిని నర్సింగ్ కోర్సులో ఉచితంగా అడ్మిషన్ పొందినందుకు శిల్పా చక్రపాణిరెడ్డి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఏదైనా తన అవసరం ఉంటే మరింత సహాయ, సహకారాలు అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రఫిక్ పాల్గొన్నారు.

సూపర్ స్టార్ కృష్ణ సేవలు మరువలేనివి



ప్రభుత్వ వైద్యశాలలో బాలింతకు పండ్లు, బ్రెడ్లు అందజేస్తున్న కృష్ణ అభిమానులు

నందికొట్కూరు: పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ పేదలకు అందించిన సేవలు మరువలేనివని కృష్ణ ఫ్యాన్స్ రామిరెడ్డి, కేథార్‌నాథ్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీరామ థియేటర్ వద్ద సినీ నటుడు కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫ్యాన్స్ ఖలీల్, అయూబ్, ఆర్ట్ శ్రీను, శేషన్న, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోండి

పాములపాడు: సొసైటీలు అందించే సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు సొసైటీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మద్దూరు గ్రామంలోని సహకార సొసైటీలో అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డైరెక్టర్ వెంకటేశ్వరమ్మ, సొసైటీ డైరెక్టర్లు బాలసుబ్బారెడ్డి, సీఈఓ ముర్తుజావలి పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధే ధ్యేయం



డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తోందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ విజయమ్మ ఆధ్వర్యంలో డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో సీసీ రోడ్లకు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.16 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. కౌన్సిలర్ అశోక్, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, రజినీకుమార్‌రెడ్డి, రవివర్మ, బాబార్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కేసీలో వింత జంతువు



పగిడ్యాల: మండలంలోని ఆంజనేయనగర్ సమీపాన బుధవారం కేసీ కాలువలో విచిత్రమైన జంతువు ప్రత్యక్షమైంది. నీటిలోని చేపను వేటాడి కాలువ బెడ్‌పైకి వచ్చిన జంతువును మొక్కజొన్నలు కాటా వేయడానికి వెళ్లిన హమాలీలు ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్‌చేశారు. శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో నీటి కుక్కలు ఉన్నాయని ఇటీవల యూట్యూబ్ ఛానళ్లలో విస్తృతంగా ప్రచారం జరిగింది. అవే ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి శ్రీశైలం బ్యాక్‌వాటర్‌ను కేసీసీ లిఫ్ట్ మోటర్ల ద్వారా కాలువలోకి వెళ్లి ఉంటాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పశువులకు హెల్త్ కార్డులు

కొత్తపల్లి: గ్రామాలలో పశువులు కలిగిన రైతులు తప్పనిసరిగా హెల్త్ కార్డులు తీసుకోవాలని ఆత్మకూరు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ అరుణ, దుద్యాల పశువైద్యుడు అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో పశువిజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు.

యువకులపై కేసు నమోదు

నందికొట్కూరు: విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. బుధవారం పట్టణంలోని మారుతీనగర్‌లో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. అయితే తమ అనుమతిలేకుండా కార్యక్రమం ఎలా నిర్వహిస్తారంటూ గురుబాబు, వెంకటరమణ, సురేష్‌లు బూతులు తిడుతూ కుర్చీలను, టేబుళ్లను కాళ్లతో తంతూ ప్రజలు, అధికారులను భయంభ్రాంతులకు గురిచేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కిషోర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం
- ప్రజల అభివృద్ధి కాంక్షించే వ్యక్తి మళ్లీ సీఎం కావాలి
- ఎమ్మెల్యే తొగురు ఆర్థర్
- ఎర్రగూడూరులో 'పల్లెకు పోదాం'

పాములపాడు: రాష్ట్రంలో పార్టీల కతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగూడూరు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డ్యాష్ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఎర్రగూడూరు గ్రామంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో రూ.15,81,25,986 జమ అయ్యాయని చెప్పారు.అలాగే పరోక్షంగా రూ.3,37,43,839 లబ్ధి చేకూరిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టిన నాటి నుంచి మొత్తం రూ.19,18,69,825 లబ్ధి చేకూరిందని వివరించారు.

'గడప గడప'తో సమస్యల పరిష్కారం

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో ప్రతి గడపను సందర్శించి ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని, సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకొని వారి మంచిని కాంక్షించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు మంగమ్మబాయి, ఎంపీటీసీ దర్గాబాయి, ఎంపీడీఓ గోపీకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ పఠాన్‌బాబు, వైస్ ఎంపీపీ బండ్లమూరి వెంకటేశ్వర్లు, కో ఆప్టెడ్ ముర్తుజావలి, వేంపెంట సర్పంచు మాణిక్యమ్మ, నాయకులు బాలీశ్వరరెడ్డి, రాజన్న, రమణారెడ్డి, మధుసూదన్‌రావు, మాలిక్, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్ద పీట

ఆత్మకూరు: రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియమారూఫ్, కమిషనర్ శ్రీనివాసరావు, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు సయ్యద్‌మీర్, వార్డు కౌన్సిలర్ విజయచౌదరి అన్నారు. పట్టణంలోని గరీబ్‌నగర్ సచివాలయం -2 పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు నాలుగున్నరేళ్లలో రూ.23,98,03,570 లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రమణ, యూనస్, నాగరాజు, కలిముల్లా, సుల్తాన్, ముర్తుజా, పాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో సంక్షేమ వెలుగులు

నందికొట్కూరు రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు వెలుగుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రవియాదవ్, మండల ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని సచివాలయం–2 పరిధిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కరిమున్నిసా, సింగిల్ విండో చైర్మన్ సతీష్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజాసంక్షేమం సాధ్యం

జూపాడుబంగ్లా: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, తర్తూరు సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరమణ తెలిపారు. బుధవారం మండలంలోని మండ్లెం–1 సచివాలయం పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండ్లెం సచివాలయ పరిధిలోని ప్రజలకు రూ.18.94కోట్ల నిధులు వెచ్చించి సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నూర్జహాన్, ఈఓపీఆర్డీ మధుమోహనచక్రవర్తి, వాయకులు జంగాల సుంకన్న, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికం

కొత్తపల్లి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సోమల స్రవంతి అన్నారు. బుధవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామ సచివాలయం వద్ద సర్పంచు మశమ్మ, ఎంపీడీఓ మేరిల అధ్యక్షతన పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామం అభివృద్ధి కోసం రూ.27,77,65,116లను ప్రభుత్వం ఖర్చుచేసిందన్నారు. కార్యక్రమంలో వీరాపురం సర్పంచు బోరెడ్డి సరస్వతి, జేసీఎస్ మండల కన్వీనర్ పీ.నాగలక్ష్మీరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, వార్డు మెంబర్లు సుంకమ్మ, రమణారెడ్డి, సువార్తమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలి

వెలుగోడు: పేదల అభ్యున్నతి, సంక్షేమం, అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగ కల్పన కొనసాగాలంటే రాష్ట్రానికి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మోతుకూరు గ్రామంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. డీబీటీ, నాన్ డీబీటీ కింద గ్రామంలో రూ.32 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లాలం రమేష్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, బూత్ కన్వీనర్ల నియోజకవర్గ ప్రతినిధి ముడిమేల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ జయపాల్, నాయకులు ఇలియాస్ ఖాన్, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మిడుతూరు: అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తువ్వా లోకేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మండలపరిధిలోని దేవనూరు గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఓర్సు హరిత, ఎంపీటీసీ ఫరీద, కో–ఆప్షన్ మెంబర్ మౌలా, నాయకులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తొగురు ఆర్థర్

● విశ్వసనీయతకు మారుపేరు జగనన్న

పగిడ్యాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకానికి, విశ్వసనీయతకు మారుపేరని జెడ్పీటీసీ పుల్యాల దివ్య, సచివాలయ కన్వీనర్ రమేష్ నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎం. ఘణపురం గ్రామంలో జగనన్నే ఏపీకి ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సర్పంచ్ ప్రతాపరెడ్డి అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి, నాయకులు గణపురం శ్రీనివాసరెడ్డి, విజయమోహన్‌రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



ఎం.ఘణపురంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీటీసీ పుల్యాల దివ్య



ఆత్మకూరులో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్



బ్రాహ్మణకొట్కూరులో బ్రోచర్‌ను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గువ్వలకుంట్లలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి



మోతుకూరులో జెండా ఆవిష్కరిస్తున్న అంబాల ప్రభాకర్‌రెడ్డి



మండ్లెంలో జెండాలు ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు

● జగనన్నను మరలా సీఎం చేసుకుందాం



ఎర్రగూడూరులో వైఎస్సార్‌సీపీ జెండావిష్కరణ చేస్తున్న నాయకులు

పాములపాడు : రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ఎర్రగూడూరు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ఆర్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిట్టకందాల సర్పంచ్ చింతల నారాయణ, చెలిమిల్ల సర్పంచ్ కోట్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీ సురేష్, జేసీఎస్ మండల కన్వీనర్ నాగరాజు, మాజీ సర్పంచ్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

● సంక్షేమం కొనసాగాలంటే జగన్ మళ్లీ సీఎం కావాలి



డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

నందికొట్కూరు: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ అబుబక్కర్ అన్నారు. బుధవారం పట్టణంలోని మారుతీనగర్‌లోని 7వ సచివాలయం పరిధిలో 12వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. 7వ సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు డీబీటీ–నాన్ డీబీటీ కింద రూ. 7,76,40,865, అభివృద్ధి పనులకు రూ.3,80,04,973 ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. కమిషనర్ కిషోర్, కౌన్సిలర్లు లాలు, మంగళి కృష్ణ, చాంద్‌బాషా, రవూఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ నాయ కులు సులోచనమ్మ, ఉస్మాన్‌బేగ్, జబ్బార్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



మాదక ద్రవ్యాలు వద్దంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు: విద్యార్థులు పుస్తకాలు చదవడం వలన విజ్ఞానం పెరుగుతుందని గ్రంథాలయ అధికారి రాజేష్ అన్నారు. పట్టణలోని గ్రంథాలయం వద్ద బుధవారం పుస్తకాల పఠనంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మాదక ద్రవ్యాలు, వాటి వలన కలిగే అనర్థాలను వివరించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలు వద్దంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

పగిడ్యాల /జూపాడుబంగ్లా/పాములపాడు: పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాములపాడు గ్రంథాలయంలో లైబ్రేరియన్లు మద్దమ్మ, శ్రవంతి, క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన చేపట్టారు.

వెలుగోడు: స్థానిక లిటిల్ ఏంజెల్ స్కూల్ విద్యార్థులు ర్యాలీగా గ్రంథాలయానికి వెళ్లి పుస్తకపఠనం చేశారు. గ్రంథాలయాధికారిణి సుమలత పాల్గొన్నారు.

కొత్తపల్లి: స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ శ్రీనివాసరెడ్డి పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి



పట్టాలు పంపిణీ చేస్తున్న అధికారులు

శ్రీశైలంప్రాజెక్ట్: సున్నిపెంటలోని కృష్ణవేణి కల్యాణ మండపంలో బుధవారం ఐటీడీఏ ఆధ్వర్యంలో జన్ జాతీయ గౌరవ దివస్‌ను పురస్కరించుకొని చెంచు గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణ సభను నిర్వహించారు. ఇటీవల ఐటీడీఏ చరిత్ర పుటలను పరిశీలించి నల్లమలలో బ్రిటీష్ సామ్రాజ్య వాదులపై స్వాతంత్ర్య పోరాటం జరిపిన కుడుముల బయన్న, హనుమంతప్పలను స్వాతంత్ర్య సమరయోధులుగా ప్రకటించింది. కార్యక్రమంలో వారి చిత్రపటాలకు అధికారులు చెంచుగిరిజనులు నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే కుడుముల బయన్న వారసులు నంద్యాల ఐటీడీఏ కమిటీ సభ్యులు కుడుముల మూగెన్న, బైర్లూటి సర్పంచ్ గురవమ్మ, చింతల సర్పంచ్ వెంకటయ్యలను సన్మానించి వారికి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం అటవీ భూహక్కుల చట్టం కింద పలువురికి పట్టాలు పంపిణీ చేశారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ బి.రవీంద్రారెడ్డి, ట్రైఫెడ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన వరద ప్రవాహం

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం జలాశయానికి బుధవారం ఎగువ పరివాహక ప్రాంతమైన సుంకేసుల జలాశయం నుంచి వరద ప్రవాహం నిలిచిపోయింది. మంగళవారం నుంచి బుధవారం వరకు జలాశయం నుంచి 4,191 క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. బ్యాక్‌వాటర్ నుంచి కల్వకుర్తి ఎత్తిపోతలకు 2,400 క్యూసెక్కులు, హంద్రీనీవా సుజలస్రవంతికి 1,210 క్యూసెక్కులు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి 449 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. బుధవారం సాయంత్రం సమయానికి జలాశయంలో 64.2986 టీఎంసీల నీరు నిల్వగా ఉంది. డ్యామ్ నీటిమట్టం 841.60 అడుగులకు చేరుకుంది.

ఖోఖో కోచింగ్ క్యాంపు ప్రారంభం

వెలుగోడు: పట్టణంలోని జౌడ్పీ హైస్కూల్‌లో ఖోఖో సబ్ జూనియర్ కోచింగ్ క్యాంప్‌ను ఎంపీపీ లాలం రమేష్, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్ బుధవారం ప్రారంభించారు. ఉమ్మడి కర్నూలు జిల్లాల క్రీడాకారులు ఈనెల 26న గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరగబోయే 33వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. వారికి వెలుగోడు పట్టణంలో పది రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ రెడ్డి వెలుగోడు, పట్టణ అధ్యక్షులు ఎం ఇలియాస్ ఖాన్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

మినీ ట్రక్కు బోల్తా

మహానంది: మండలంలోని బసవాపురం, గాజులపల్లెకు చెందిన కొందరు మినీ ట్రక్కులో పల్నాడు జిల్లాలోని కోటప్పకొండ క్షేత్రానికి వెళ్లారు. త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుని తిరుగుప్రయాణంలో వస్తుండగా ఘాట్‌రోడ్డులో పిల్లల పార్కు దాటిన తర్వాత వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. బసవాపురం గ్రామానికి చెందిన నరసింహ, కుటుంబ సభ్యులు ఆరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను నంద్యాలలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

గో ఉత్పత్తుల విక్రయ కేంద్రం ప్రారంభం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా గో ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని బుధవారం ఈఓ డి.పెద్దిరాజు శాస్త్రోక్తంగా పూజాధికాలు జరిపి ప్రారంభించారు. ప్రధానాలయ వెనుకభాగంలోని ఆలయ పశ్చిమ మాడ వీధిలో ఈ విక్రయ కేంద్రం ఏర్పాటు చేశారు.

అందరికీ మెరుగైన వైద్య సేవలు



మందులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

ఆత్మకూరు: అందరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియా మారూఫ్, కమిషనర్ శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు రషీద్ అన్నారు. పట్టణంలోని లక్ష్మీనగర్ సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ఉచితంగా 11 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రధానంగా కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను పంపిణీ చేస్తున్నామన్నారు. కౌన్సిలర్లు రెహమాన్, షఫివుల్లా, ఖుద్దూస్, రఫిక్, షాలుపైల్వాన్, చలపతి పాల్గొన్నారు.

బీమా సాయం అందజేత

మిడుతూరు: మండలపరిధిలోని దేవనూరు గ్రామానికి చెందిన బోయ వెంకటకృష్ణ రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. వైఎస్సార్ బీమా సాయం కింద కుటుంబానికి రూ. 10 వేలు ఎంపీడీఓ జీఎన్ఎస్ రెడ్డి బుధవారం అందజేశారు. అదేవిధంగా రోళ్లపాడు గ్రామానికి చెందిన కుమ్మరి ప్రవీణ్ కుమార్ లివర్ వ్యాధితో మృతిచెందగా.. అతని భార్యకు తక్షణ సహాయం కింద రూ. 10 వేలు గ్రామ సర్పంచ్ పేరెడ్డి వెంకటరామిరెడ్డి అందించారు.

డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం ప్రాజెక్ట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.పి. హుస్సేన్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలపై శ్రద్ధ చూపించి చదువులో రాణించాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఆర్థిక సాయం

శ్రీశైలంప్రాజెక్ట్: సున్నిపెంటలోని ఆర్ఎంపీ చెన్న య్య కుటుంబానికి బుధవారం ఇమ్మడి శెట్టి హనుమంతరావు రూ.2వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన పేద కుటుంబాలకు తమ ట్రస్ట్ తరపున సహాయాన్ని అందిస్తామన్నారు.

మహానంది: అల్లినగరం గ్రామానికి చెందిన రాఘవేంద్ర ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి సాయి యువసేన సర్వీసెస్ సంస్థ అధ్యక్షుడు రవితేజ, సభ్యుల ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందించారు.

రూ. 80లక్షల రుణాలు మంజూరు

మహానంది: మండల కేంద్రమైన ఎం.తిమ్మాపురం సొసైటీకి రూ. 80లక్షల రుణాల మంజూరుకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్‌పర్సన్ ఎస్‌వీ విజయమనోహరి ఆమోదం తెలిపినట్లు తిమ్మాపురం సొసైటీ చైర్మన్ పగడాల నాగరాజు తెలిపారు. చైర్మన్, సీఈఓ వెంకటస్వామి, ఖాజా బుధవారం చైర్‌పర్సన్‌ను కలిసి వివిధ అంశాలపై చర్చించారు.

పరామర్శ

మహానంది: బండిఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ఇల్లూరి వెంకటేశ్వరరెడ్డి మనవరాలు, మూడేళ్ల అన్విక్షారెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వెంకటేశ్వరరెడ్డితో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు.

బంగారు హారం విరాళం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల శ్రీభ్రమరాంబాదేవికి హైదరాబాద్‌కు చెందిన జి.శ్రీరాములు, రాజేశ్వరి 29 గ్రాముల బంగారు హారాన్ని బుధవారం విరాళంగా అందజేశారు. ఈ హారాన్ని ఆలయాధికారులకు అందజేయగా వారు దాతకు స్వామివార్ల శేషవస్త్రాలు, లడ్డుప్రసాదాలను అందజేసి సత్కరించారు. అలాగే దేవస్థానం నిర్వహిస్తున్న గో సంరక్షణనిధికి సంగారెడ్డి జిల్లాకు చెందిన సి.రాములు రూ.1,00,116 లు విరాళంగా అందజేశారు.

త్రైత సిద్ధాంత ప్రచారం

మహానంది: త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో గాజులపల్లె గ్రామంలో బుధవారం భగవద్గీతపై ప్రచారం నిర్వహించారు. నంద్యాల కమిటీ అధ్యక్షుడు రవిశేఖర్‌రెడ్డి ఆధ్యాత్మిక పుస్తకాలను పంపిణీ చేశారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఆసుపత్రిలో రోగులకు త్వరలో ఉచిత భోజన సౌకర్యం
- ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

ఆత్మకూరు: స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు వైద్యులు అందించాలని ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో బుధవారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల ఆధునీకరణ కోసం కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఖర్చు చేసి మెరుగైన వైద్య సౌకర్యాలు కలిప్తూ ముందుకు సాగుతున్నారన్నారు. ఆరోగ్యశ్రీ, జగనన్న ఆరోగ్య సురక్ష, ఇంటింటికీ వైద్యం, 108 సేవలతో పాటు పౌష్టికాహారం రోగులకు అందిస్తున్నామని తెలిపారు. వైద్యశాలకు కావాల్సిన మంచి నీటిని మున్సిపాలిటీ ద్వారా సరఫరా చేస్తామన్నారు. ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వైద్యశాలకు వచ్చే బాలింతలు, గర్భిణులకు, ఇతర రోగులకు ఉచితంగా భోజన సౌకర్యాన్ని త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. అనంతరం పట్టణంలోని లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయ సమీపంలో నూతన జమిందార్ కాఫీ కేఫ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.

మాజీ చైర్మన్ కుటుంబానికి పరామర్శ

మాజీ చైర్మన్ నూర్ అహ్మద్ భార్య ఇటీవల మృతి చెందడంతో ఎమ్మెల్యే వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చిట్యాల వెంకటరెడ్డి ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారూఫ్, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు సయ్యద్‌మీర్, సురేష్, మురళీ, విజయచౌదరి, డాక్టర్ రాయుడు, రెహమాన్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, శివపురం మగ్బుల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి



కలెక్టర్‌కు సమస్యలు విన్నవిస్తున్న జెడ్పీటీసీ

జూపాడుబంగ్లా: మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా జాయింట్ కలెక్టర్ కోసిక కృష్ణారెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్‌ను కలిసి విన్నవించారు. మండ్లెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సమీపంలో నేషనల్‌హైవే 340సీ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నందున విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చేయాలన్నారు. పాఠశాలలో నూతన టాయ్‌లెట్లు నిర్మించిన తర్వాతనే ఉన్నవాటిని తొలగించాలని కోరారు. 80బన్నూరులో దళితుల శ్మశానవాటిక సమస్యను పరిష్కరించాలన్నారు. వైఎస్సార్సీపీ నాయకులు తరుణ్‌కుమార్‌రెడ్డి, మద్దిలేటిరెడ్డి పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



గాజులపల్లెలో బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



బి.కోడూరులో మాట్లాడుతున్న ఎంపీపీ సంజీవరెడ్డి

మహానంది: అర్హతే ప్రామాణికంగా ఇంటికే పథకాలు అందిస్తున్న సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొమ్మా పాల మహేశ్వరరెడ్డి, జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి అన్నారు. గాజులపల్లె గ్రామంలో బుధవారం సాయంత్రం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా గ్రామంలో ప్రజలకు పథకాల ద్వారా అందిన రూ. 40,38,12,970 లబ్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. సమావేశంలో సర్పంచ్ గడ్డం చంటి, వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు కొండా మధుసూదన్‌రెడ్డి, కలర్స్ రవినాథరావు, కోఆప్షన్ మెంబర్ మంటునూనె సుభాన్, మహానంది ట్రస్ట్‌బోర్డు మెంబర్ గజ్జ సంపూర్ణ, కన్వీనర్ గజ్జ పెద్ద పక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటివద్దకే కే పథకాలు

ఇంటివద్దకే సంక్షేమ పథకాలు ఇస్తున్న సీఎం జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా కష్టపడాలని బండిఆత్మకూరు మండల అధ్యక్షుడు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బారెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బి.కోడూరులో బుధవారం పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా రూ. 19,19,90,963 అందాయని చెప్పారు. మాజీ ఎంపీపీ దేసు వెంకట్రామిరెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు ముడిమెల పుల్లారెడ్డి, సర్పంచ్ తలారి వెంకట జయలక్ష్మి, ఎంపీటీసీ బత్తుల సుబ్బలక్ష్మమ్మ, మార్కెట్ డైరెక్టర్ విక్రమసింహ నాయక్, సొసైటీ చైర్మన్ శివలింగం పాల్గొన్నారు.